# సౌసంత్ర భారత్‌కీ...జై!

-ఇమంది రామారావు

చాలా కాలం తర్వాత...

మా ఊళ్లో ప్రెసిడెంట్‌గారూ, మునసబుగారూ కలుసుకున్నారు.

ఊరంతా గుప్పుమంది.

మునసబుగారు ప్రెసిడెంట్‌గారూ కలిశారంటే అందులో ఒక విశేషం వుంటుంది. ఊరు తగలబడిపోయినప్పుడు, వరదల్లో పొలాలు కొట్టుకు పోయినప్పుడు ముఖ్యంగా ఎలక్షన్లు వచ్చినప్పుడు అరమరికల్లేకుండా అన్నదమ్ముల్లా (పెళ్లిళ్లు కాకముందుస్మీ) కలసిపోతారు. వాలీ సుగ్రీవుల్లా ఉన్నవాళ్లు కూడా రామలక్ష్మణుల్లా ఫోజు పెడుతూ అరుగుమీద కూర్చున్నారు. తెల్లారకముందే బాంక్ నాగయ్య చేత దండోరా వేయించాడు. ఈ రోజు గ్రామస్థులందరూ ప్రెసిడెంట్‌గారింటి దగ్గర జరగబోయే మీటింగ్‌కు హాజరయ్యి జయప్రదం చేయవలసిందహో అన్నది దండోరా సారాంశం. (భాష గురించి ఇక్కడ చెప్పుకుంటే బాగుండదు) ప్రెసిడెంట్‌గారూ ఆర్డరయ్యాక. ఆపై మునసబుగారు కూడా వున్నాక గ్రామస్థులు రాక చస్తారా? వచ్చారు. పిల్లాపాపా గొడ్డూగోదాలతో సహా. ప్రెసిడెంట్‌గారికి, మనసబుగారికి గ్రామస్థుల నమస్కారాలు ప్రహసనం ముగిసింది.

ప్రెసిడెంట్‌గారి అలంకరణలో కాసింత మార్పు కలసి వచ్చింది. గోచీ కట్టుకుని భుజంమీద ఖద్దరు గావంచా వేసుకుని లంక పొగాకు చుట్ట వెలిగించి గుప్పుగుప్పుమని పొగలుకక్కే ప్రెసిడెంట్‌గారు ఇస్త్రీ చేసిన ఖద్దరు పంచె కట్టుకున్నాడు. చోద్యం కాకపోతే ఖద్దరు తలపాగా కూడా చుట్టుకున్నాడు. చుట్ట సైజు తగ్గించాడు. కండువా మూడు రంగుల్లో ముచ్చటగా వుంది. మునసబుగారు అంగవస్త్రం కట్టుకుని చిరుగులు తక్కువున్న టవలు పైమీద వేసుకున్నాడు. వారిద్దరూ గ్రామస్థులందరకీ నరనారాయణుల్లాగా, ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావుల్లాగా కనిపిస్తున్నారు.

ప్రెసిడెంట్‌గారు గొంతు సవరించుకుని లేచి నిలబడి చెంబుతో నీళ్లు పుక్కిలించి ముందుకూర్చున్న వాళ్లమీద ఉమ్మేసి ''సోదరులారా! ఇయ్యాల చాలా గొప్పరోజు. ఎంత గొప్ప రోజంటే చాలా చాలా గొప్ప రోజు. అది మాటల్లో సెప్పలేను. మీరంతా నా రక్తం పంచుకు పుట్టిన తోడబుట్టిన వాళ్లకంటే గొప్పోళ్లు. అసుమింటి మిమ్మల్ని ప్రెత్యక్షంగా సూసి తలంచే భాగ్యం కలిగినటుమంటి రోజు ఏవంతారు మునసబుగోరూ'' మునసబుకేసి కోరగా చూసాడు. ఆమదం కారుతున్న మునసబుగారి ముఖంలో ఆవధం దీపం వెలుతురంత చిరునవ్వు మెరిసి మాయమయిపోయింది. నేలమీద సాగరపడ్డ గ్రామస్థులు చేతులు దులుపుకున్నారో చప్పట్లు కొట్టారో తెలీని శబ్దం చేసారు. మళ్లీ ద్విగుణీకృతమయిన ఉత్సాహంతో ప్రెసిడెంట్‌గారు తన ఉపన్యాసాన్ని ప్రారంభించాడు.

''సోదరులారా! మనకు స్వతంత్రం వచ్చి యాభయ్ సంవత్సరాలయ్యింది. మన ఊరికి రోడ్డులేదు. బస్సులులేవు. కరెంటు లేదు. ఇస్కూలు నేదు. ఆసుపత్రి నేదు. మన కట్టసుఖాలు సెప్పుకుందామనుకుంటే ఆదుకునే నాధుడు నేడు. ఎందుకు? ఎందుకు?'' ఆరున్నర శృతిలో అరిచాడు.

గ్రామస్థులందరూ త్రుళ్లిపడ్డారు. ఎందుకో తెలీని గ్రామస్తులందరూ ఒకరి ముఖం మరొకరు చూసుకున్నారు.

''మీరలాగ గుడ్లు మిటకరించి సూత్తే సరిపోదు. మీరంతా ఒకటిగా ఇదైపోవాల. నా మాట ఇనాల. నాను సెప్పినోళ్లకే మీ ఓటెయ్యాల. ఏటంతారూ?'' మళ్లీ ప్రెసిడెంట్‌గారే రెట్టించి అడిగాడు.

క్షణం మూనం.

''ఛస్. గాడిద కొడుకుల్లారా. నానడిగిందానికి



సమాదానం సెప్పకండ ఒల్లకంతారేట్రా? సెప్పండహో'' జూలు విదిలించి జులుం ప్రదర్శించాడు ప్రెసిడెంటుగారు.

''ఆ...ఆ! మాలేటంతాం. నువ్వేటంతే మా వూ అదే అంతాం. ఏటంతాంరా'' వెనక్కి తిరిగి గ్రామస్థులందర్నీ గుడ్లు మిటకరించి చూసాడు మునలయ్య. అందరూ గంగిరెద్దుల్లా లయబద్ధంగా తలలూపారు.

''అద్గదీ! ఇప్పుడు సెప్పండి మన గుర్తు?''

''...''

''మన గుర్తు?'' మళ్లీ అరిచాడు ప్రెసిడెంటు.

మార్మోగిపోయింది. పనీపాటా వదిలేసి బిలబిలమంటూ జనం పరిగెత్తుకుంటూ వచ్చారు. ఈసారి ప్రెసిడెంటుగారి చొక్కా పసుపురంగు పులుముకుంది.

బతుకులు మారిపోతాయి. మన గుర్తు?'' అంటూ ఆవేశంగా అరిచాడు.

''ఆవ్వూదూడ'' ముసలయ్య అందించాడు.

''ఛస్. ఆవుదూడకి వోటేత్తే మీకేటి మిగుల్తాదిరా. పండిన పంట బస్తీకి సేరయ్యాలంటే యెద్దుబండి కావాల. యెద్దులబండి నడవాలంటే?''

''యెద్దులు కావాల'' గంటయ్య అరిచాడు.

''యదవా! యెద్దులు కాదురా. సెక్రం. ఆ యెద్దులు సుళువుగా నడవాలంటే సెక్రం కావాల. సెక్రం కదిలితేనే్రా మన బతుకులు కదుల్తాయి. మన గుర్తు?''


''సెక్రం''

''మన గుర్తు?''

''సెక్రం'' గ్రామస్థులందరి గొంతు పెకలింది.

''అద్గదీ. అర్థమయ్యిందికదా యెనకాందు ఆలోసించకుండా సెక్రంమీద బలంగా గుర్దీయండి'' ప్రెసిడెంటుగారులేచి సెలవిచ్చారు.

''అలాగే బాబూ. మీరెక్కడ గుద్దమంటే అక్కడ గుద్దుతాం'' ముసలయ్య గ్రామస్థుల తరపున వత్తాసు పలికేడు.



''ఆవుదూడ''

కోరస్‌లా అరిచారు గ్రామస్థులు.

''అదీ మళ్లీ సెప్పండి''

''ఆవూ దూడ'' శ్రుతి పెద్దది చేసారు జనం.

''ముందూ యెనకా సూడకండా దానిమీద గుద్దేయండెహె'' అంటుండగా మునసబు చప్పట్లు. ఆ చప్పట్లతో గ్రామస్థుల చప్పట్లు శృతి కలిపాయి.

★★★

మిట్ట మధ్యాహ్నం రెండవుతోంది. ప్రెసిడెంట్‌గారి ఆర్డరు దండోరా రూపంలో ఊరంతా ప్రెసిడెంట్‌గారు లేచి ''ఇప్పుడు మునసబుగారు నాలుగు ముక్కలు సెప్తారు. ఇనండి'' అంటూ కూర్చున్నాడు.

''అయ్యా! నా గురించి మీకు తెలుసు. సర్వం పోగొట్టుకున్నాను. నాకు మీరే తల్లీతండ్రీ, పిల్లాజెల్లా. ఈ ఊరు నాకు పుట్టినప్పటినుంచీ ఇలాగే వుంది. ఎదుగూబొదుగూలేదు. యెందుకు? మనల్ని గురించి పట్టించుకునే నాధుడు నేడు. ఈ రోజు చుక్కల్లో చంద్రుడులాంటి నాయకుడు మనల్ని ఉద్ధరించడానికి ఇమానంలో వస్తుండు. మనం అతగాడికి ఓటేస్తే మన

''ఒరేయ్ నూకరాజు ఈళ్లందరికీ తలా ఓ గ్లాసెడు కాపీ ఇచ్చి పంపించరా!'' పాలేరు నూకరాజుకి ఆర్డరు జారీ చేసాడు. గ్రామస్థుల కళ్లల్లో సంబరం.

★★★

చీకటి పడింది.

రామసెంద్ర ప్రభూ! అనుకుంటూ ముసలయ్య నులకమంచం మీద సాగిరబడుతుండగా మళ్లీ దండోరా వినిపించింది.

'గ్రేమ ప్రెజలందరూ వున్న ఫళంగా ప్రెసిడెంటు.

''గారింటికి రావలసిందహో'' డప్పు వాద్యం

వినిపించేసరికి. పరుగు నడకతో ప్రెసిడెంటుగారింటికి గ్రామ ప్రజలందరూ తరలి వచ్చారు. అప్పటికే ప్రెసిడెంటుగారు ఉపన్యాసం ఇవ్వడానికి సిద్ధంగా ఫోజుపెట్టి మరీ నుంచున్నారు. ఈసారి ప్రెసిడెంటుగారు కాషాయం శాలువా కప్పుకున్నాడు. ముందర రాగి చెంబులో నీళ్లు. ఆ నీళ్లలో తామర పువ్వు ఉంది.

‘‘ఇలాంటి ఎలక్షన్లు వచ్చినప్పుడు మనం ఎప్పుడు పడితే అప్పుడు కలుసుకోవడం, కష్టం సుఖం మాట్లాడుకోవడం అవసరం. అది మీ అందరికీ తెలుసు. మధ్యాహ్నం మీరంతా యెల్నాక నాను మునసబుగారు ఇపులంగా తర్కించుకున్నాం. మన కష్టాలు తీరాలంటే ఒక్కటే మార్గం. కొత్త నాయకుడ్ని ఎన్నుకుందాం. మనూర్లో రామాలయం కట్టిద్దామని పునాదులు తీసి పాతికేళ్లు అవుతుంది. ఇంతవరకూ గుడి కట్టలేకపోయాం. కారణం మన ఆర్థిక పరిస్థితి. పేదరికం. అసుమంటి రాములవారి గుడి కట్టే శుభ గడియలు మన ఊరి పొలిమేరల్లో వొచ్చేసినై. మనవంతా నడుం కట్టుకుని తాడో పేడో తేల్చుకుంటే ముందు మనూరికి దేవుడొత్తాడు. ఆ దేవుడే మన సూసుకుంటాడు. యేటంటారూ?’’

‘‘ఆ...ఆ. మావేటండామూ. నువ్వేటంటే అదే’’ ముసలయ్య తీర్పు.

‘‘అన్నిటికీ నువ్వే నెగిసిపోతావేట్రా ముసలిగే నువు కూకోయ్. మిగతావోళ్లంతా నోట్లో మేటెట్టుకున్నార్రా’’ గట్టిగా మందించాడు ప్రెసిడెంటు.

తుళ్లిపడ్డారు జనమంతా.

‘‘మన గుర్తు?’’

‘‘ఆవూదూడా’’ ఒకరు.

‘‘ఇంకేం ఆవుదూడరా. యేది సెప్పు మన గుర్తు?’’

‘‘సెక్రం’’

‘‘సీఛీ! సెక్రం గిర్రం జాంతానై... మన గుర్తు?’’

‘‘ప్రెసిడెంటుగోరు!’’ ముసలయ్య అప్రయత్నంగా అనగలిగేడు. ముసలయ్యలో ఆవేశం కట్టలు తెంచుకుంది.

‘‘నన్ను గుర్తంతావేట్రా ముసల్నాకొడకా మన గుర్తు. ఈ రాగిసెంబులో యేటుంది?’’

‘‘తామర’’

‘‘మన ఓటు’’

‘‘తామరపువ్వుకే’’

‘‘నా కొడుకుల్లారా పేనం లేనట్టు సెప్తన్నావేట్రా. గట్టిగా అరవండెహె!’’ ప్రెసిడెంటుగారు కల్లెర్ర చేసాడు.

‘‘తామరపువ్వు’’

‘‘మన ఓటు ఎవరికి?’’

‘‘తామరపువ్వుకి’’ గ్రామస్థులందరూ ముక్తకంఠంతో పలికారు.

★★★


ఎలక్షన్లు దగ్గరకొచ్చాయి.

ఇప్పుడు దండోరాతో పనిలేదు.

గ్రామ ప్రజలు ఇల్లు కదలవలసిన అవసరం అంతకంటే లేదు. ప్రెసిడెంటూ, మునసబూగారు కాలుకాలిన పిల్లుల్లా ఇల్లిల్లూ తిరుగుతున్నారు. కల్లెర్ర చేయడం మానేసి కాళ్లావేతులు పట్టుకోవడం మొదలుపెట్టారు. ప్రపంచంలోని ప్రేమంతా వారి పెదవుల మీదనే తాండవమాడుతోంది.

ఆవూదూడ బాపతు ఖాతాలో ఇంటికి వందల రూపాయలూ, తాగినంత సారా ఆఫర్ చేసారు. పుచ్చేసుకున్నారు. కల్తీలేని సారా కమ్మగా తాగేసారు.

సెక్రం బాపతు ఖాతాలో వోటుకి వంద రూపాయలు, తాగినంత సారా బోనసుగా చీకులూ, మాంసమూ ఆఫర్ చేసారు. గ్రామస్థులు పంట పడిందని పచ్చనోట్లు బొడ్లలో దోపుకుని ఎత్తిన సీసా దించకుండా తాగేసి బ్రేవ్‌మని త్రేపుతూ మీసం మెలివేసారు.



రాయి లేదని ఇలా చేయటం ఏం బాలేదు....

అర్ధరాత్రి...

దయ్యాలు సంచరించే సమయంలో తామరపువ్వు గుర్తు వాళ్లొచ్చారు. పులిహోర, చక్కెర పొంగలి, బొబ్బట్లతోపాటు వడ పాయసం, వంద రూపాయలు సరసరా చేసారు. శంకుస్థాపనతోనే ఆగిపోయిన రామాలయం దగ్గర ‘హరే రామ హరే కృష్ణ’ ఏకోహం ప్రారంభించారు. రామనామ శబ్దాలు ఆకాశాన్నంటుకుంటున్నాయి. గ్రామ ప్రజలకిది కలో వైష్ణవ మాయో తెలీడంలేదు. ఊరు నిండా దీపాలున్నాయి. ఆ దీపాలు ఆరకుండా వెలుగుతున్నై. కడుపు నిండా సారా వుంది. చేతినిండా డబ్బులున్నాయి. ఊరి మునసబు ప్రెసిడెంటుగార్ల విషయానికొస్తే గోనె సంచుల్నిండా డబ్బులూ. కుడితి గోళేలనిండా కాపు సారాయి. ఒకప్రక్క ఆటా, మరోప్రక్క పాటా. గానాభజానా. కోళ్లు తెగిపోతున్నై. మేకలు మెడకాయలు ఆమడదూరంలో తెగిపడుతున్నై. బుసలు కొడుతూ విరజిమ్ముతున్న రక్తంతో ప్రెసిడెంటుగారి మందీ మార్బలం వసంతాలు ఆడుకుంటున్నారు. రేపే ఎలక్షన్లు...తెల్లరితే ఎలక్షన్లు.

★★★

భళ్లున తెల్లవారింది.

కుళ్లు రాజకీయాల్ని చూడలేని సూర్యుడు కళ్లెర్ర చేసుకుంటూ ప్రత్యక్షమయ్యాడు.

రాత్రికి రాత్రే ఊళ్లో జనమంతా మాయమైపోయారన్న వార్త విన్న ప్రెసిడెంటుగారి నెత్తిమీద పిడుగు పడ్డట్టయ్యింది.

‘‘మోసం! దగా! వెన్నుపోటు’’ దిక్కులు పిక్కటిల్లేలా అరిచాడు ప్రెసిడెంటు. తనను ఓదార్చడానికి ఒక్కరూ లేరక్కడ మునసబు తప్ప.

‘‘ఏం మునసబూ! ఈ పితలాటకం యెనకతల నీ సెయ్యి వుందా?’’ అనుమానంగా అడిగాడు.

‘‘అక్కడే నాకు మండుద్ది. మనిద్దరం కలసి తాగాం. కలసి వాగాం. ఏది సేసినా కలసి సేసాం. డబ్బు సంచులందుకున్నవాడివి నువ్వు. మూడో పార్టీవాళ్లకి మూడురకాల హామీలిచ్చినోడివి నువ్వు. నీకు తెలవని పితలాటకం నా దగ్గరేటుంతాది’’ గోముగా అన్నాడు మునసబు.

‘‘ఇంకేటి సెప్పొద్దు. అర్థమైపోనాది.

## అమితాబ్ ఆశాకిరణం



‘ఓడలు బళ్లు- బళ్లు ఓడలవుతాయి’ అన్న సూక్తి అమితాబ్ విషయంలో అక్షరాలా నిజమయింది. ఒకప్పుడు అమితాబ్ అంటే ప్రేక్షకులు ఎంతగా ఆరాధించేవారో, బిజినెస్ పీపుల్ ఆయనకు అప్పులిచ్చేందుకు అంతగా ఆరాటపడ్డారు. కాని ఇప్పుడు- ఆయన ఎబిసిఎల్ కంపెనీ నష్టాలలో కూరుకుపోవడంతో అప్పులవాళ్లు వెంటపడుతున్నారు. మరోవైపు ఆయన క్రేజ్ ఇంకా వుందనుకుంటూ రిలీజ్ చేసిన చిత్రం ‘ధమాల్’ మనడంతో, ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఆయన నటిస్తున్న మూడు చిత్రాలూ ఏరియాలవారీగా అంతంత మాత్రమే అమ్ముడుపోబోతున్నాయి. ఇలాంటి స్థితిలో అమితాబ్ తన క్రేజ్ తగ్గిందని నమ్ముతూ, తన కొడుకు ‘అభిషేక్’ని హీరోగా పరిచయం చేయాలనుకుంటున్నాడు. బహుశా **98**లోనే అభిషేక్ హీరోగా నటించే చిత్రం ప్రారంభం కావచ్చునుకుంటున్నారు ఇండస్ట్రీ జనం!... అన్నట్టు జయాబచ్చన్ కూడా సినిమాల్లో మళ్లీ నటించబోతుందండోయ్!

-జె.వి. బాబు

నీకు వాటా ఇవ్వలేదని కుల్లు. కుట్ర సేస్నావు. వెన్నుపోటు పొడిసినావు. ఆళ్లంతా యెక్కడున్నరో సెప్పు. సెప్పకపోతే నరికి పోగులు పెట్టేస్తా'' ఉక్రోషంగా అన్నాడు ప్రెసిడెంటు.

మునసబు క్షణకాలం మౌనంగా వుండిపోయాడు.

''అలాగ వొల్లకుండిపోనావేటి. వొల్లకున్నోడి తోటి పూళ్లన్నీ సాలవీన! సెప్పు! ఆల్నెక్కడ దాసినావో. ఆళ్లు ఎలా గొత్తారో. పోలింగోల్లు రాకముందు అడ్డి ఎలాగ రప్పిత్తావో సెప్పు. సెప్పకపోయినావో పిడికిలి బిగించి ముక్కుమీద ఒక్క గుద్దు గుద్దాడు ప్రెసిడెంటు.

మునసబు ముక్కు చిట్లింది. రక్తం విరజిమ్మింది. మునసబు ఆపాదమస్తకం కంపించుకుపోయాడు.

''ఉరేయ్... ప్రెసిడెంటూ! నన్ను... నన్నూ నా కుటుంబాన్నీ సర్వనాశనం చేసావు...అది నాకు తెలుసురా. అందుకే నీతో చెయ్యి కలిపినట్లు నాటకమాడాను. నా స్వార్థంకోసం నానూ నీ స్వార్థం కోసం నువ్వూ నాటకం ఆడితే ప్రెజలేటయిపోతార్రా. నా పెళ్లాం పిల్లలు సచ్చారు. ఒంటరోడ్ని. రేపు నానూ సత్తాను. ఆ తర్వాత నువ్వూ సత్తావు. ఏటి మూట గట్టుకుపోతాంరా? యెందుకురా ఇంత స్వార్థం? వూరికి పెద్దలుగా మనల్ని గౌరవించినందుకు వారి కల్లల్లో దుమ్ము కొడితే మనకు పుట్ట గతులుంటాయిరా? వుండవు. అందుకే గ్రేమ ప్రెజలందరితోటీ ఆలోసించి ఒక నిర్ణయానికొచ్చాను'' రొప్పుతూ చెబుతున్నాడు మునసబు.

''యేటా నిర్ణయం?''

''ఈ ఊరికి బస్సు రూటు ఎందుకు పడ్లేదు?''

''ప్రెభుత్వం దృష్టి పడ్లేదు''

''ఇప్పుడు పడింది కదా. రూటెయ్యమను. ఈది దీపాలెందుకు యెలగలేదు?'' మళ్లీ మునసబు కదిలించాడు.

''ఆ అవసరం రానేదు. అయినా సీకట్లో బతకడం అలవాటైపోయిందికదా. నాకెందుకు మద్దిలో?''

''ఇప్పుడు యెలుతురు సూడాలనుకుంటున్నార్రా. ఓటుకి నోటిచ్చి కక్కాముక్కా పెట్టిన కుక్కల్నాకొడుకులు. ప్రెజల వోట్లుతో గద్దె కెక్కిన తర్వాత అదే ప్రెజల్ని గజ్జికుక్కల్ని చీదరించుకుంటున్నట్లు సూత్తన్నారు. గత యాభయ్ సంవత్సరాల్నుంచి నా కెరుకేరా. అందుకే ఇయ్యాల సావో రేవో తేల్సుకుందామనుకుంతున్రు జనం''

''అయితే వాల్లకేంటి కావాలంతావు?''

''సీకటి కావాలో ఆల్లకే అదే కావాల్రా. నీదీ ప్రాణమే ఆల్లదీ ప్రాణమే. నీకు సన్నబియ్యం కూడు కావాలి. రోగం వస్తే బస్తీ మందులు కావాల. నీ ఇంట్లో దీపం యెలగాల. ఇలాంటి ఎలక్షన్లొత్తే డబ్బు సంచులు నీ ఇంట్లోనే మూలగాల. ఆళ్లకివేవీ అవసరంలేదు. ప్రెజలు గొర్రెలు. నువ్వు ఎక్కడ గుద్దమంటే అక్కడ గుద్దుతారు. గుద్దిన పాపానికి అయిదేళ్ల కాలం మళ్లీ సీకటి. మళ్లీ రొచ్చు. మళ్లీ బురద. అందుకే ఎదురు తిరిగారు. నువ్వూ మీ నాయకులూ ప్రెజలకిచ్చిన వాగ్దానాలు అమలుచేసి చూపితే నమ్ముతామంతున్రు. నేకపోతే అసలీ ఎలక్షన్లే వొద్దంతన్రు'' ఖరాఖండీగా చెప్పేసాడు మునసబు.

''కొంప మునిగిపోయిందిరా. ఈ ముక్క ముందే సెప్పనేకపోనావా? ఇప్పుడు ఈ పార్టీవోళ్లకి యేటి సెప్పను?''

''ప్రెజల మాటగా నా మాట సెప్పు''

''ఆళ్లు ఒప్పుకోకపోతే?''

''తప్పుకో''

''ఒరేయ్... నిన్నూ''

''సంపేత్తావ్. సంపెయ్. కానీ వూరిని బతికించు. వూర్లో అమాయకులైన ప్రెజల్ని బ్రతికించు'' అన్నాడు మునసబు. అతని మాటలకి ప్రెసిడెంట్ ప్రతిమలా అయిపోయాడు.

★★★

ప్రెసిడెంట్‌గారు పోయారన్న వార్త ఊరంతా గుప్పుమంది. మునసబే హత్య చేసాడని కొందరు, లేదు ఊరి జనంలో గిట్టనివాళ్లెవరో పొట్టన పెట్టుకున్నారని మరికొందరు. అసలు అన్ని పార్టీలవారు కలసి మూకుమ్మడిగా హత్య చేసారని ఇంకొందరు అనుకుంటున్నారు.

ఎలక్షన్లయిపోయాయి.

ఆ ఊరి పొలిమేరల్లోకి ఏ ప్రభుత్వ సిబ్బందీ రాలేదు. వస్తే వారి ప్రాణాలు దక్కవన్నమాట.

ఆ ఊరి ప్రజలంతా సంఘటితంగా ఎన్నికల్ని ప్రతిఘటించినవారే. ఒకరిద్దరు నాయకులు మందీమార్బలంతో దూసుకువద్దామనుకున్నారుగానీ అమాయకులైన ఆ గ్రామ ప్రజలడిగే ఏ ప్రశ్నకూ వారిదగ్గర సమాధానంలేదు.

ఆ గ్రామస్థులందరూ ఒక్కటై ముక్త కంఠంతో పలికే నినాదం ఈ ప్రజాస్వామ్య దేశంలో ప్రజా సంక్షేమం మీ లక్ష్యం అయినప్పుడు మీలో నిజాయితీ వున్నప్పుడు ఈ సమాజంలో మనిషే మనిషిగా బ్రతికేందుకు కనీస అవసరాల్ని కల్పించండి. స్వతంత్రం వచ్చి యాభై ఏళ్లయినా మా చీకటి బ్రతుకుల్లో రవ్వంత వెలుతురునైనా ప్రసాదించండి. మాకు పార్టీలతో పనిలేదు. పనులు ముఖ్యం. మతాలతో పనిలేదు. మానవత్వం ప్రధానం. ఆ మానవతా విలువలు మీలో వున్నాయని మీ మనస్సాక్షి ఒప్పుకుంటే ఆచరణ రూపంలో మా ఊళ్లోకి అడుగుపెట్టండి. ఇదీ గ్రామ ప్రజల ఆశ. ఇదీ గ్రామ ప్రజల నిర్ణయం. ఇదీ గ్రామ ప్రజల లక్ష్యం.

అన్ని పార్టీలవాళ్లూ ఆలోచనలో పడ్డారు.

వాగ్దానాలు కురిపిస్తే ఓట్లు పడతాయన్న ఆశ వారిలో పూర్తిగా చచ్చిపోయింది.

ఈరోజు ప్రజలక్కావలసింది కనీసపు సౌకర్యాలు. కూడూ గూడూ. జీవితానికో భద్రత. ఇవ్వన్నీ కల్పిస్తామని ఓట్ల ముష్టి అడుక్కున్న నాయకులు పీఠం ఎక్కగానే ఎందుకు మరచిపోతున్నారు? ఎలా మరచిపోతున్నారు? తనలాంటి దళారీలవలనా?

ఎక్కడ చూసినా స్వార్థం. స్వార్థం. స్వార్థం. త్యాగ నిరతితో అహింసా మార్గాన సాధించిన స్వతంత్ర భారతానికి అయిదు పదుల వయసు. అప్పుడు తెల్లవాడు దౌర్జన్యం చేసాడు. ఇప్పుడు నల్లవాడు చేస్తున్నాడు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు దేశాన్ని దోచుకుంటున్నారు. అందుకే నాలో స్వార్థాన్ని చంపుకుంటున్నాను. నాలో ధనాశని చంపుకుంటున్నాను. నాలో పైశాచికత్వాన్ని చంపుకుంటున్నాను. నన్ను నేను చంపుకుంటున్నాను. నాలాంటి రాజకీయ దళారుల వలనే దేశం అధోగతి పాలయ్యింది. ఈ స్వతంత్ర భారతం సువర్ణ భారతం కావాలి. అందుకే నాలాంటి చీడపురుగులు చావాలి. నేను చేసిన పాపాల్ని ప్రక్షాళనం చేసుకునేందుకు ఆఖరిసారిగా ఆశా అంటున్నాను. సౌసంత భారత్‌కే జై!

ప్రెసిడెంట్‌గారి చేతి ఉత్తరం మునలయ్య ద్వారా మునసబుకి అందింది. గ్రామస్థులందరూ ప్రెసిడెంట్‌గార్ని ఎవరో చంపేసారనే భ్రమలో వున్నారు. మునసబు ఒక్కడికి మాత్రం తెలుసు ప్రెసిడెంటుది హత్యకాదు ఆత్మహత్యని. పాప ప్రక్షాళనం చేసుకుని భావం అర్థమైంది. పవిత్రంగా మెరిసిపడుతున్న అక్షరాల్ని మరోసారి చదువుకున్నాడు. భాష కరువైన వెప్పుని కన్నీటిబొట్లు చెంపల్ని తాకుతూ జారిపోతున్నాయ్.

సౌసంత్ర భారత్‌కే జై అంటూ...★



## మంచి విలన్

సినిమా అవకాశాల కోసం హైదరాబాద్ చేరిన ఆశావాదుల్లో ఎక్కువమంది ప్రతిరోజూ అపోలో హాస్పిటల్ సెంటర్‌లో కలుసుకుని కష్టసుఖాలు చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి వ్యక్తుల్లో ఎవర్నయినా కదిలించి 'సినిమా ఇండస్ట్రీలో బాగా హెల్పింగ్ నేచర్ ఉన్న వ్యక్తి ఎవరు?' అంటే, వాళ్ళలో చాలామంది చెప్పే పేరు 'శ్రీహరి!' ''ఎవరు విలన్ శ్రీహరా!'' అని మనం ఆశ్చర్యపోతే ''విలన్ వేషాలేస్తేనేం సార్! ఆయన దగ్గరకెళ్లి ఎవరయినా ఆకలిగా ఉందంటే చాలు, జేబులో ఉన్నది ఇచ్చేస్తాడు సార్! అవకాశం ఇప్పించండి అని అడిగితే, ఎవరో దగ్గరకు పంపించి ఆ తర్వాత తను ఫోన్ చేసి చెపుతాడు వాళ్ళకి. శ్రీహరి చాలా...చాలా మంచివాడు.'' విలన్ శ్రీహరి మంచితనం వింటే నిజమా? అనిపిస్తుంది. కరడుగట్టిన కఠినాత్ముడిలా కనిపించే ఆ మనిషిలో అంత మంచితనం ఉందా అని ఆశ్చర్యపోవలసి వస్తుంది. ...పోనీలే కొంతమంది హీరోల్లో లేని 'మంచి' ఓ విలన్ లోనయినా చూడగలుగుతున్నందుకు మనం ఆనందపడాలి.

-జె.వి.బాబు.